జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,06,ఏప్రిల్,2025

# సైనిక్ పూరిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో**
**- ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్.**





(జనసముద్రం దినపత్రిక) ఏప్రిల్ 11,
ఉప్పల్ ఇంచార్జ్:-
ఉప్పల్ నియోజకవర్గం లోని సైనిక్ పూరి చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఈటెల రాజేందర్. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,

**జననం నుంచి పోరాటం దిశగా**

మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11 న పూల జన్మించారు. తండ్రి గోవిందరావు.
జ్యోతిరావు పూలే చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడం జరిగింది. అగ్రవర్గాలకే చదువు పరిమితమైన ఆ రోజుల్లో గోవిందరావు పూలేను బడికి పంపించాడు. అలా పూలే చదువుకు పునాది పడింది. పూలేకు 13 ఏండ్లు ఉన్నప్పుడే 8 ఏండ్లున్న సావిత్రిబాయి పూలేతో పెళ్లి జరిగింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల పూలే మధ్యలోనే చదువు ఆపల్సి వచ్చింది. తిరిగి 14వ ఏటా చదువ ప్రారంభించారు. ఆ తర్వాత సమాజంలోని కుల వివక్షపై తనదైన అభిప్రాయాలు ఏర్పరచుకొని మిగిలిన వాళ్ల కంటే ఉన్నతులంమన్నా అగ్రవర్ణాల వాదనను తీపి కొట్టారు. కుల వివక్షకు వ్యతిరేకంగా శూద్రులు కలిసికట్టుగా పోరాడాలని జ్యోతిరావు పూలే కోరారు.

**మహిళలకు విద్యా హక్కు**

పూలే తన జీవితమంతా మహిళలకు విద్య హక్కు కల్పించడంలో, బాల్య వివాహాలు అరికట్టడానికి కృషి చేశారు. అప్పటి కాలంలో ఉన్న మూఢనమ్మకాల నుండి విముక్తి కోరుకున్నారు. ఇప్పుడంటే బాలికలు స్కూల్ కు వెళ్తున్నారు. ఉన్నత విద్యకు యువతులు సైతం విదేశాలకు వెళ్తున్నారు. కానీ ఒకప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదు. దీనికి కారణం మహాత్మ జ్యోతిరావు పూలే. శ్రీ విద్య పట్ల ఉన్న దురాచారాలనుంచి సమాజాన్ని విముక్తి చేయడానికి పూలే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభించారు. పూలే 1848లో బాలికల కోసం దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారు.
పూలే గారి జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా అనగారిక వర్గాలు, సమాజ శ్రేయస్సు కోరుకునే వారు పార్టీలకు, జెండాలకు, రాజకీయాలకు అతీతంగా జరుపుకోవడం సంతోషం అన్నారు.
నా గురువు పూలే అని భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారే ప్రకటించారు. అంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. అంబేద్కర్ గారి కంటే ముందే అనేక అంశాల మీద కొట్లాడిన మహనీయుడు. పేద ప్రజలకు అండగా ఉన్న ఇలాంటి గొప్ప వ్యక్తిని గుండెల్లో పెట్టుకొని పూజించుకుందాం. ఆయన ఆశయాలు అమలకు కృషి చేద్దాం అని సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 198 వ జయంతి ఉత్సవాలు

**- భారత ప్రథమ సామాజికతత్వవేత్త జ్యోతిరావు పూలే**
**- ఉద్యమకారుడు సంఘసేవకుడు జ్యోతీరావ్ పూలే**
**- థామస్ రచించిన మానవ హక్కులు పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది**
**- పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ**



పెబ్బేరు టౌన్ ఏప్రిల్ 11 జనసముద్రం:
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు.మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. జ్యోతిరావుకి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకు ఉపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జ్యోతిరావుకు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జ్యోతిరావు తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు.ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జ్యోతిరావు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడంవల్లదేశభక్తి,నాయకత్వగుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది.
అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కనవి మహాత్మ పూలే ముఖ్య రచనలు.13 ఏళ్ళ ప్రాయంలో జ్యోతిరావుకి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన కుటుంబ వ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు.1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడ అవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు.ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని ,పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మాజీ వనపర్తి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, పెబ్బేర్ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, షకీల్ ,దయాకర్ రెడ్డి, వీరస్వామి నాయుడు, ఆశన్న నాయుడు, రాంపురం సత్తిరెడ్డి, భగవంతు, వెంకటరెడ్డి, శివారెడ్డి, దండోరా భగవంతు, రాజారెడ్డి,వనం మల్లేష్, తాటికొండ కృష్ణ, పెద్ద రాములు, రంగం నరసింహా, కాటమోని వెంకటయ్య గౌడ్, సర్వారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి రెడ్డి, పెబ్బేర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, అల్వాల సాయి గౌడ్, రణధీర్ రెడ్డి,వినోద్,భాను, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం
## -ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి







యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.11) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రాయరావు పేట్ గ్రామంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉడత నవీన్ కుమార్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.
కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అనంతరం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు,మాజీ సర్పంచ్ లు బొర్ర సంతోష రమేష్,ఎరుకల కృష్ణ గౌడ్,బొర్ర సుజాత గండయ్య,నాయకులు కలకొండ జయప్రకాష్,దండెంప్రభాకర్,బొర్రబాలయ్య, గంగదారి శంకరయ్య,రంగోళ్ళ వంశీ ముదిరాజ్, బొర్ర బాలరాజు,యర్కల నాగరాజు గౌడ్,రంగోళ్ళ సత్యనారాయణ ముదిరాజ్,సతీష్ ముదిరాజ్, నాశపోయిన కమలాకర్,సాయి,ఎరుకల సుమన్ గౌడ్,బొర్ర వెంకటేష్,గాడి భాస్కర్,పండాల సురేష్,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి ఉభయం
## పామూరు .రామసుబ్బారెడ్డి, సుజనమ్మ దంపతులు



ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు శ్రీరామనవమి ఉభయ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా పామూరు వారి కుటుంబ సభ్యులు పామూరి రామ సుబ్బారెడ్డి, (రామిరెడ్డి) దంపతులు వారి కుటుంబ సభ్యులు పామూరు రామసుబ్బారెడ్డి సోదరులు పామూరు వెంకట నర్సారెడ్డి, సుగుణమ్మ దంపతులు, పామూరి. చంద్రారెడ్డి, రేవతమ్మ దంపతులు, పామూరు వేణుగోపాల్ రెడ్డి, శైలజమ్మ దంపతులు, పామూరు. శ్రీనివాసులు రెడ్డి, పార్వతి దేవి దంపతులు గ్రామంలో ని భగవద్గీత బోధకులు రాష్ట్ర భగవద్గీత బోధకుల సంఘం ప్రధాన మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికార్యదర్శి చల్లా ,విజయభారత్ రెడ్డి, పామూరు సుజనమ్మ సోదరి చొప్ప. నిర్మలమ్మ పామూరు సుజినమ్మ సోదరులు చల్లా . వెంకట రెడ్డి, చల్లా .శాంతమ్మ, దంపతులు, చల్లా .వెంకట సుబ్బారెడ్డి (బాబుల్ రెడ్డి) చంద్రకళ దంపతులు, గ్రామ పెద్దలు ముక్క చెంగల్ మనోహర్ రెడ్డి , భారతమ్మ దంపతులు, పోతపి. చిన్న చెంగల్ రెడ్డి, రాజమ్మ దంపతులు,చల్ల మారవాళ్ళ వెంకటరెడ్డి దంపతులు, చల్ల నారాయణరెడ్డి, మంజుల దంపతులు చల్ల రమణారెడ్డి సుప్రియ దంపతులు చల్ల సుధాకర్ రెడ్డి సుజాత దంపతులు కడియాలపల్లి వెంకటరెడ్డి ఇందరమ్మ దంపతులు గ్రామంలోని భారీ సంఖ్యలో మహిళలు స్థానిక మహిళా పోలీస్ చల్లా శ్రీవాణి రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గంలో పాపిరెడ్డి పల్లె గ్రామంలో అంగారంగ వైభవంగా జరగడం గ్రామంలోని యువత పిల్లలు పెద్దలు ప్రత్యేక దైవదర్శనలో పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుపై సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ,ధర్నా

**-వంట గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై పెనుబారం.**
**-సంపన్నులకు లాభం చేకూర్చే విదంగా మోదీ విధానాలు.**
**-సాధారణవినియోగదారులకు ఇచ్చే ఎల్పిజి సిలిండర్లపై 250 రూపాయల సబ్సిడీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్.**






జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11: డిండి :-
కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య,మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చి రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి లు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసనగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో శ్రీశైలం -హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.
అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

ప్రభుత్వ చర్య 'మూలిగే నక్కపై తాటి పండు పడిన' చందంగా ఉందని వారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని వారు విమర్శించారు.
కేంద్రంకార్పొరేట్‌కంపెనీలకుబడాపారిశ్రామికవేత్తల కు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజల మీద మాత్రం ఆర్థికభారం మోపుతుందని, ఎల్పిజి సిలిండర్లుపై సాధారణ వినియోగదారులకు ఇచ్చేరూ.250లుసబ్సిడీనివెంటనేపునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.శుద్ధమైన వంట గ్యాస్ కావాలని కోరుకోవడం విలాసవంతమైన జీవితమేమీ కాదని,అది ప్రజల మౌలిక అవసరం,ప్రజలహక్కు అనీ స్పష్టం చేశారు.మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు దేశంలో రోజు రోజుకూ అసమానతలనుమరింతలోతుగాపెంచుతున్నాయని, ఎల్పిజి పై రూ.50 లు ధరను కేంద్రం పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు.ఈ పెరిగిన భారాన్ని ఉజ్వలపథకం కింద వంటగ్యాస్ సిలిండర్లు తీసుకున్న పేద లబ్ధిదారులపై కూడా పడేశారని ఉజ్వలపథకం కింద గ్యాస్ కనెక్షన్లు తీసుకున్న లబ్ధిదారులకు సిలిండరు ధరను రూ.500 నుండి రూ.550 లకు పెంచి వినియోగదారులకు చెల్లించే సిలిండరు ధరను రూ.803 నుండి రూ.853లకు పెంచారన్నారు.ఇప్పటికే దేశంలో లక్షలాదిమంది ప్రజలు పెరిగిన ఆహార ద్రవ్యోల్బణం, ఆదాయాలు తగ్గిపోవడం, ఇంధన ధరల పెరుగుదల వంటి సమస్యలతో కకావికలమవుతున్నారని ఇప్పుడు యాభై రూపాయలు అదనపు భారం వేసి కార్మికవర్గ జీవన భృతిపై మరోసారి దాడి చేయడమేనని ఆయన విమర్శించారు.బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండీ వంటగ్యాస్ సిలిండరు ధరలు గణనీయంగా పెరుగుతున్నాయని ,
ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు చరిత్రాత్మకస్థాయిలో క్షీణస్థాయిలో ఉన్న ప్పుడు కూడా వంటగ్యాస్ ధరలు మనదేశంలో బాగా పెరిగాయని ముడిచమురు ధరల తరుగుదలవల్ల కలిగే ప్రయోజనాన్ని సామాన్య ప్రజలకు వర్తింపజేయకుండా చమురు కంపెనీ లకు, ప్రైవేటు కార్పొరేట్లకు కట్టబెట్టిన మోదీ ప్రభుత్వం ఎల్పిజి సబ్సిడీ వ్యవస్థను పూర్తిగా లేకుండా చేసిందని వారన్నారు. దీనివల్ల పేదలు,మధ్యతరగతి వర్గాలు మార్కెట్ ఒడిదొడుకుల బారిన పడి అతలాకుతలమవుతున్నారని అన్నారు.ఇప్పుడు ప్రభుత్వం మరోసారి పెట్రోలు,డీజిలుపై ఎక్సైజు సుంకాలను పెంచిందని ఆర్థిక వ్యవస్థ సమస్యలవలయంలో చిక్కుకున్న తరుణంలో కూడా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని,ఈ పరిస్థితుల్లో సామాన్య, పేద ప్రజలపై భారాలు వేయవద్దని వారన్నారు.
ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యులు కేశవులు, నూనె వెంకటేశ్వర్లు,గోరటి వెంకటయ్య,ఎలిమినేటి హుస్సేన్,నాయకులుశాఖ కార్యదర్శులు వంకేశ్వరం చక్రి,శ్రీనివాస్‌రెడ్డి,పురుషోత్తం, లక్ష్మారెడ్డి,వెంకటయ్య, ఏఐవైఎఫ్‌జిల్లాఉపాధ్యక్షులుఎనమల్లనవీన్,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్,బుషిపాక గోవర్ధన్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram